నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

సీఎంను మల్లన్న జాతరకు ఆహ్వానించిన మంత్రి, ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

ప్రముఖ శైవక్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రాన్ని హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖతో కలసి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు శ్రీమల్లికార్జునస్వామి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ప్రధాన అర్చకులు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, కుందూరు వెంకట్ రెడ్డి, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, యువ నాయకులు గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయకులు కోరారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు ప్రభుత్వం నుంచి 5నెలల నుంచి మెస్‌చార్జీలు విడుదల చేయలేదని తెలిపారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల అద్దె భవనాల్లో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డమీద బాలకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ ఆసుపత్రి కథ కంచికేనా ....

- అభద్రతలో ఉద్యోగులు .. దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తున్న నిర్వాహకులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండలోని బాప్టిస్టు మిషన్ ఆసుపత్రి చరిత్ర అంతా ఇంతా కాదు.. అలాంటి చారిత్రాత్మకమైన ఆసుపత్రి కథ కంచికి చేరింది. చివరికి ఆసుపత్రి భూముల ఖబ్జాకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతుంది. గత కొంతకాలంగా ఆసుపత్రిని పునరుద్ధరించి కొంత కాలం నడిపినా, చివరకు మూతపడే దశకు చేరుకుంది. సుమారు 20 మంది ఉద్యోగులు ఇటీవలి కాలం వరకు పనిచేశారు. ఆసుపత్రి ఆధునికీకరణ పేరుతో మమ్మల్ని దౌర్జన్యంగా బయటకు పంపేస్తున్నారని ప్రేమలత అనే నర్స్ 'నవతెలంగాణ'తో తన ఆందోళన వ్యక్తం చేసింది. ఆసుపత్రి నడిస్తే మాకు ఉపాధి లభిస్తుందన్న గంపెడాశతో వున్న ఉద్యోగులను క్వార్టర్స్ నుండి ఖాళీ చేయిస్తుండడంతో వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఈ విషయంలో మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

హన్మకొండ నడిబొడ్డున వున్న చారిత్రాత్మక బాప్టిస్టు ఆసుపత్రి క్రమక్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయింది. ఒకప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద దిక్కుగా బాసిల్లిన మిషన్ ఆసుపత్రిని నాడు బ్రిటీషు మిషనరీలు ఏర్పాటు చేశారు. సుమారు 11.20 ఎకరాల భూమిలో ఆసుపత్రిని నిర్మించి వైద్యసేవలందించారు. ఎంతోమంది ప్రముఖుల జన్మకు ఈ ఆసుపత్రి వేదికయ్యింది. అలాంటి ఆసుపత్రి నేడు చరిత్ర గర్భంలో కలిసిపోయే పరిస్థితికి రావడం గమనార్హం. ఆసుపత్రి నడవకపోవడంతో దీని భూములపై ఖబ్జాదారుల కన్ను పడిందన్న ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో ఆసుపత్రి భూముల పరిరక్షణపై ఆందోళన వ్యక్తమవుతుంది.

నాటి నుండి నేటి వరకు..

హన్మకొండ మిషన్ ఆసుపత్రిని నాడు బ్రిటీషు మిషనరీలు నిర్మించి వైద్యసేవలనందించినా, నేడు ఆ ఆసుపత్రిని నడిపించకపోగా, దాని భూములపై రాజకీయ రాబందులు వాలడానికి సిద్ధంగా వున్నాయి. ఇప్పటికే చాలా మేరకు భూములను ఖబ్జా చేసి ఏకంగా మెయిన్‌రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్‌నే నిర్మించిన విషయం విధితమే. గత కొంత కాలంగా ఈ ఆసుపత్రిని బాప్టిస్టుచర్చి కమిటీనే నిర్వహించే ప్రయత్నం చేసింది. పలువురు వైద్యులను నియమించి 'కమ్యూనిటీ ఆసుపత్రి'గా మలిచినా ప్రయోజనం లేకుండా పోయింది.

ఈ ఆసుపత్రిలో నాటి నుండి నేటి వరకు తరతరాలుగా పలువురు ఉద్యోగులు, వారి పిల్లలు నిత్యం ఉద్యోగాలు చేస్తూ వస్తున్నారు. వారందరి జీవితాలు ఆసుపత్రి మనుగడతోనే ముడిపడివుండడంగమనార్హం. పలువురు ఉద్యోగులకు ఆసుపత్రి ఆవరణలోనే క్వార్టర్స్‌లో వుండే అవకాశం కల్పించారు. తాజాగా ఆసుపత్రి నడవకపోవడంతో ఆ క్వార్టర్స్‌ను కూల్చివేసి ఆ ఉద్యోగుల కుటుంబాలకు ఆసుపత్రిలోనే నీడ కల్పించారు. ఇటీవల ఆసుపత్రిలో మరమ్మతుల పేరిట వారిని ఖాళీ చేయమని చెప్పగా, వారు అందుకు నిరాకరించారు. దీంతో పలువురు ఉద్యోగుల ఇంటి సామాగ్రిని బయట పడేసినట్లు బాధితులు వాపోయారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే ఖాళీ చేసినట్టు తెలిసింది. ఇదిలావుంటే పలువురు ఉద్యోగులను ఖాళీ చేయించడానికి చర్చి మహిళా సంఘం నేతలను పురమాయించడంతో వారు దౌర్జన్యంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది.

మాకు న్యాయం చేయాలి : ప్రేమలత



తరతరాలుగా మిషన్ ఆసుపత్రిలో మా కుటుంబ సభ్యులు ఉద్యోగం చేస్తూ వచ్చారు. ఆసుపత్రిని నడుపుతామని చెప్పి నడపకుండా మమ్మల్నీ బలవంతంగా ఖాళీ చేయిస్తు న్నారు. చర్చి మహిళా సంఘం నేతలు దౌర్జన్యంగా వ్యవహరించారు. 1990 నుండి ఇక్కడే పనిచేస్తున్నా వేతనాలు తక్కువ ఇచ్చినా పనిచేశాం.. ఇప్పుడు ఏకంగా మమ్మల్నీ ఖాళీ చేయించి నిలువనీడ లేకుండా చేస్తున్నారు. మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎంఆర్ సీ కార్యాలయంలో మంగవారం ఎంఈవో ఎస్.విజయ్‌కుమార్ టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయులకు ఉపయోగకరమైన విషయాలు పొందుపరిచారని అన్నారు. ఈ డైరీ ఆవిష్కరణలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాద్, వరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రమేష్, ఖిలా వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుమాధవ్, నర్సింహరావు, మహేష్, శ్రీ రామరాజు, శాంతి, అంజద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో ...



పర్వతగిరి : మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఏనుగల్ స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ను మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి చేతుల మీదుగా ఆవి ష్కరణ చేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ గత అనుభ వాలను నెమరువేసుకుంటూ తప్పొప్పులను సమీక్షించుకోవడం వల్ల సరైనదిశలో పయనించడానికి డైరీ ఎంతో ఉపకరిస్తుందన్నారు. పదోన్నతికి టెట్ తప్పనిసరి చేయడంతో ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆందోళన ను తొలగించి పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండు కరుణాకర్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్, జీపీఎఫ్, టిఎస్‌జిఎల్ఐ తదితర పెండింగ్‌లోని అన్నిబిల్లులు ఈ ఆర్థికసంవత్సరంలోనే మంజూరు చేయాలని, కేజీబీవీ ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న ఉ పాధ్యాయులకు సరైన సమయంలో జీతాలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏనుగల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్ఎం కె.హైమావతి, ప్రసాద్, శివప్రసాద్, సంపత్, మనోహర్, నరేందర్, కిషన్, మల్లికార్జున్, రుద్రమరాణి, జయ, ఉపాధ్యాయులు కుమార్, చైతన్య, తది తరులు పాల్గొన్నారు.

హండ్రెడ్ జాతీయ విజేతగా కీర్తి ప్రసన్న



నవతెలంగాణ-చెన్నారావుపేట

వీర్‌గాథ 3.0 కార్యక్రమంలో జాతీయ స్థాయి విజేతగా మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ హెచ్ఎస్ 10వ తరగతి విద్యార్థిని కీర్తి ప్రసన్న నిలిచినట్లు హెచ్ఎం జయ తెలిపారు. మంగళవారం హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెలాఖరులో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లచే న్యూఢిల్లీలో సన్మానం, రూ.10 వేలనగదు బహుమతి అందుకోబోతుందన్నారు.ఈసందర్భంగా మంగళవారం గైడ్ టీచర్ కె.మాధవిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసన్నను గ్రామస్తులు అభినందించారు. వీర్‌గాథ కార్యక్రమానికి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొని ఒక విద్యార్థిని సూపర్ హండ్రెడ్ ఎంపికకావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థులకు సహకరించిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి , వీర్‌గాథ 3.0 జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, డీఆర్‌పీ పిన్నింటి బాలాజీరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్.మాధవి, వేముల మమత, ఎ.ఉదయ్‌కుమార్, కె.మాధవి, జి.సుందర్, టి.మురళి, ఓ.కృష్ణ, కె.మోహన్‌రావు, పి.ఈటిరవీందర్,చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ తదితరులు పాల్గొన్నారు.

గోరుగుట్ట తండాలో బోరు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్టతండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఎంపీపీ నిధులతో బోరు ఏర్పాటు చేసినట్లు స్థానిక స ర్పంచ్ బానోతు వెంకన్ననాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నరసింహ,కో-ఆప్షన్ సభ్యులు దేవేందర్, రవి, శ్రీనివాస్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్, డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం, మండల నోడల్‌అధికారి గాయపు లింగారెడ్డిచే డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డీటిఎఫ్‌జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి మాట్లాడారు. ఈసమావేశానికి డిటిఎఫ్ మండల అధ్యక్షులు మిట్టపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కందగట్ల రమేష్, ఎల్ల రాజు, కిషన్ కుమారస్వామి, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాయపర్తి

మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రాయపర్తి జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం గారె కష్ణమూర్తి ఆధ్వర్యంలో టిపిటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుముడవెల్లి వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షుడు బందుగు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల సతీష్ కుమార్, మండల బాధ్యులు మచ్చ శ్రీనివాస్, సౌమిత్రి, కరుణ, సుధీర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-పర్వతగిరి

గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై 2024-25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు తేదీ ఈ నెల 20 వరకు పొడిగించినట్లు డిసిఓ, పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య తెలిపారు.

కోలాట బృందం క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట : శ్రీ నందీశ్వర కోలాట బందం మండల అధ్యక్షులు మండల స్వరూప, కార్యదర్శి చింతకాయల సరోజన, డాన్స్ మాస్టర్ ధోని రంజిత్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ నందీశ్వర కోలాట బృందం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోలాట బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న పోలీసు అధికారులు

- సీపీ అంబర్‌కిషోర్ ఝూ అభినందనలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు చెందిన అదనపు డిసిపి పి.సంజీవ్,స్పెషల్‌బ్రాంచ్ ఏసిపి ఎం.జితేందర్‌రెడ్డిలను పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝూ అభినందించారు. మంగళవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝూను కలిశారు. ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు హైద్రాబాద్‌లో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు చెందిన ఈ ఇద్దరు అధికారులు సత్తా చాటారు. ఈ పోటీల్లో 55 ఏండ్ల వయస్సు విభాగంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎం. జితేందర్ రెడ్డిమిక్స్‌డ్ డబుల్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. సింగిల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో అదనపు డిసిపి సంజీవ్‌తో కలిసి ఆడి రన్నరప్‌గా నిలిచారు. ఈ పోటీల్లో ఒకగోల్డ్‌తో పాటు రెండుసిల్వర్ పతకాలను సాధించారు. ఈ అధికారులు మార్చిలో హర్యానలోని పంచాకుల జిల్లాలోజరుగనున్నజాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్నికయ్యారు. ఈసంద ర్భంగా సీపీ అంబర్‌కిశోర్‌ఝూ అధికారులను అభినం దించి నేటితరంక్రీడాకారులకుఆదర్శంగా నిలవాలన్నారు.



పాఠశాలల్లో బాలల స్వస్థత పరీక్షలు నిర్వహిస్తాం

- డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు స్వస్థత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాజీపేట వెంకటరమణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో టీఎంహెచ్ఓ అధ్యక్షతన అనిమీయ ముక్తి భారత్ సమన్వయ సమావేశాన్ని మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఈవో వాసంతితో కలిసి నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం కార్యక్రమం ద్వారా, రాష్ట్రీయ బాలలస్వస్థ కార్యక్రమాన్ని ఆర్‌బీఎస్‌కే వైద్య అధికారులు సిబ్బందితో కలిసి అన్ని పాఠశాలలో, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారిని వాసంతి మాట్లాడుతూ ఆరోగ్యశాఖ చెప్పిన విధంగా సమన్వయంతో పాఠశాలలకు వచ్చే 8 తరగతి నుండి 12వ తరగతి పిల్లలందరికీ అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో అందరూ రక్తహీన సంబంధించిన హెచ్‌బీ డిజిటల్ మీటర్ ద్వారా పిల్లలందరికీ పరీక్షలు నిర్వహించే విధంగా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ సహకరిస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో డాక్టర్ ప్రకాష్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి క్వింటాల్‌కు రూ.25వేలు మద్దతు ధర ప్రకటించాలి



- వ్యవసాయ మార్కెట్‌లో రైతుల దోపిడిని అరికట్టాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతులు పండించిన మిర్చిపంట క్వింటాకు రూ. 25వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత రైతు సమైక్య ప్రతినిధులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డును సందర్శించి రైతులతో మాట్లాడి ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్‌ఉన్నతశ్రేణి కార్యదర్శి సంగయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద రెండవ మార్కెట్ అయిన ఎనుమాముల మార్కెట్‌లో అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా మిర్చి ధర పలకకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మార్కెట్ లో ప్రకటించిన జెండాపాట ప్రకారంగానైనా మిర్చి పంటను కొనుగోలు చేయకపోవడం వ్యాపారుల దోపిడీకి నిదర్శనం అన్నారు. మార్కెట్ లో పాడిన జెండాపాటకు అమలయ్యే ధరకు మధ్య వ్యత్యాసం క్వింటాకు రూ.7వేల నుండి రూ.8వేలు ఉంటుందన్నారు. ఎకరం మిర్చిపంట పండించేందుకు రైతుకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, దిగుబడి మాత్రం 5 నుండి 10 క్వింటాల పంట మాత్రమే వస్తుందని ఈ రకంగా చూస్తే రైతులు తీవ్రంగా నష్టపోతూ దోపిడీకిగురై అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మార్కెట్లో యధేచ్ఛగా మిర్చి రైతులు దోపిడికి గురవుతున్నా మార్కెట్ యంత్రాంగం, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. మిర్చి తాలుకాయకు ఎలాంటి జెండాపాట లేకుండా వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఇప్పటికైనా మార్కెట్ అధికారులు స్పం దించి మిర్చి రైతులను దోపిడీ చేస్తున్న మధ్య దళారు ల, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రకటించిన జెండాపాట ధర రైతులందరికీ అమలయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో మార్కెట్‌ను సందర్శించి మిర్చి రైతులను ఆదుకోవాలని లేనియెడల రైతుల ఆందోళనలు ఉధతం అవుతాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోనె కుమారస్వామి, ఎండి.ఇస్మాయిల్, కుసుంబ బాబురావు, ఐతనగేష్, పరిమళ గోవర్ధన్ రాజ్, శ్రీనివాస్, అశోక్,ప్రేమలత, రవి, వీరన్న, బాబు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది 'సౌభాగ్యలక్ష్మీ' పథకం అమలు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

ఈ యేడాది పెండ్లి కూతురు తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం సౌభగ్యలక్ష్మీ పథకం కింద రూ.1,00,016ల తోపాటు తులం బంగారం కానుగగా అందించబోతుందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో వివిధ మండలాకు చెందిన 229 మంది కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాల లబ్దిదారులకు చెక్కులపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిందటి ప్రభుత్వ హాయంలో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ యేడాది నుంచి పెళ్లిచేసుకొన్న ఆడబిడ్డ తల్లిదండ్రులకు రూ. రూ.1,00,016లుతోపాటు తులం బంగారు కానుకగా ప్రభుత్వం పెంచి ఇవ్వనుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేసి ఆడబిడ్డ తల్లింద్రులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృ ష్ణవేణి, తహశీల్దార్‌లు విశ్వప్రసాద్, ఫణికుమార్, కౌన్సిలర్‌లు వే ముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, ఎలగంటి విజయ్‌కుమార్ వివిధ సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమను దోచే విధంగా కార్మిక చట్టాలు

- సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-వరంగల్

కార్మికుల శ్రమను దోచే విధంగా కార్మిక ఉన్న చట్టాలను మార్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, గన్నారపు రమేష్‌లు అన్నారు. కేఎల్ మహేంద్ర నగర్ డాక్టర్స్ కాలనీలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్‌కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని కార్మికులకు పిలుపునిస్తూ జిల్లాలోని భవననిర్మాణకార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని కానీ ఇప్పటి వరకు నిజమైన భవన నిర్మాణ కార్మికులు లెబర్ కార్డు లేనిపరిస్థితులలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. భవన నిర్మాణ కార్మికులు కూలికోసం పడిగాపులు కాస్తూ పని దొరకక నానా ఇ బ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ద్వారా వస్తున్నటువంటి బెనిఫిట్స్‌ను పెంచి కార్మికులకు అందే విధంగా చూడాలని అన్నారు.

కార్మికులకు పని చేస్తున్నటువంటి పనిముట్లకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ష ఇవ్వాలని అడ్డా ప్రాంతాల్లో షెల్టర్స్ ఏర్పాటు చేయాలని లేబర్‌కార్డు ఉన్న కార్మికులకు టూ వీలర్స్ ఇవ్వాలని.కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గసమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని ఆయన విమర్శించారు.

ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ 8 గంటల పనిదినాన్ని అవహేళన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పనిదినాన్ని అమలు చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యో గుల శ్రమను దోచుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్, రైల్వే,ఎల్ఐసీ, రక్షణతదితర రంగాలను ప్రైవేట్ పరం చేయడం సిగ్గుమాలిన చర్యఅని అన్నారు.దేశ ప్రజల సహ జ సంపదను సంపన్నవర్గాలకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. నూతన పరిశ్రమను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిరుద్యోగుల సంఖ్య మరింత పెంచిందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బుస్స రవీందర్, ఎండీ కాసిం, ఏఐటీయూసీ జిల్లానాయకులు సంర కుమార్, మందు అయిలయ్య, కేఎల్. మహేంద్ర నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి పరికరాల రమేష్, ఎండీ.అక్బర్, షబానా, అంజద్, వరలక్ష్మి, కైరున్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

2

బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును వేగంగా చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



నవతెలంగాణ-పరకాల

ప్రజాపాలన కార్యక్రమం కింద స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును వేగంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరాలంటే ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి డాటా ఎంట్రీ చేయాలని ఏమైనా సందేహాలు, అపోహాలు ఉన్నచో వెనువెంటనే అధికారుల దష్టికి తీ సుకెళ్లి నివృత్తి చేసుకోవాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, కాలయాపన చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం



నవతెలంగాణ-కమలాపూర్

మంద కష్ణ మాదిగ ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్‌మాదిగ తెలిపారు. మంగళవారం మంకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుమండల కేంద్రంలోనిఅంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో మాదిగయువకులతో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అధ్యక్షతన సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్‌మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మన లక్ష్యంగా అందరు పనిచేయాలని, మంద కృష్ణ మాదిగ గారి ద్వారానే వర్గీకరణ సాధ్యం అని పిలుపునిచ్చారు. అనంతరం నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా పోడేటి రాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా మాట్ల రాజేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిలుగా పుల్ల రవితేజ మాదిగ, కార్యదర్శిలుగా ప్రేమ్ చంద్ మాదిగ, మాట్ల వెంకటేష్ మాదిగలు ఎన్నికయ్యారు.

కర్రే నారాయణ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కర్రే నారాయణ సేవలు చిరస్మరణయమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ఇండియా, అంబేద్కర్ సంఘనాయకులు అన్నారు. మంగళవారం హనుమ కొండ సహృదయ వద్ధాశ్రమంలో ప్రముఖ బుద్దిస్ట్ కర్రె నారాయణ 5వ సంస్మరణ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి సంఘం రాష్ట్రనాయకులు పాల్గొని కర్రె నారాయణతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కర్రే నారాయణ జీవితకాలం మొత్తం అంబేద్కర్ అ డుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా జీవించారని కొనియాడారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ కుటుంబ సభ్యులు లక్ష్మీ తులసి, రాహుల్, హిందూ, రామాబాయ్, తరాల రాజమణి, సురేందర్, బొమ్మ ల అంబేద్కర్, తరాల సందీప్, ఎ స్సీస్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, బంగ్లా మొగిలి, రాములు, సమ్మయ్య, ఉట్కూరు రవీందర్, గడ్డం లక్ష్మీనారాయణ, కర్రె కుమారస్వామి, జట్టి విక్రమ్, సుమన్, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉట్కూరు కార్తీక్, స్వామిరావు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు మార్నేని రవీందర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో డీసీసీ బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి బ్యాంకు నోడల్ ఆఫీసర్ హరిత హాజరై మాట్లాడారు డిసిసిబీ బ్యాంకులో కూడా అన్ని సేవలు అందజేయబడతాయన్నారు. క్రాఫ్‌లోన్ ఉన్న రైతులు ఎడ్యుకేషన్, వాహనాల లోన్స్ ఇస్తూనే ప్రభుత్వం వచ్చే సబ్సిడీ లోన్లు కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ క్రాప్ లోనున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యుపిఐసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు, ఆత్మకూరు శాఖ మేనేజర్ శ్వేత, వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్ గౌడ్, డైరెక్టర్లు బూర రాజేందర్, రేవూరి జయపాల్ రెడ్డి, కంచ సతీష్, పరికి పుష్ప, దుగ్యాల శ్రీను, సీఈవో ఓంప్రకాష్ రెడ్డి, బ్యాంకు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా పరిహారం చెక్కు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ఎయిర్టెల్ ప్రమోటర్ నాగూర్ వలీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా మంజూరైన రూ.5 లక్షల బీమా చెక్కును మంగళవారం ఎస్సై దేవేందర్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ శంకర్ లిక్కి నర్సింగ్‌లు అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ సిబ్బంది కుమారస్వామి, రవికాంత్, రఫీ, డిస్ట్రిబ్యూటర్ నరేష్ పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

- ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

హెచ్ఐవీ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి రాజు అధ్యక్షతన హెచ్ఐవి ఎయిడ్స్ పై వైఆర్‌జి కేఆర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డీఆర్పి జ్యోతి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పీఓ, ఎంపిఓ చేతన్ కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యాయులు నివేదిత, పాపాని రవీందర్, వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్స్ స్వప్న, వీరన్న, వార్డు సభ్యులు, వాలంటీర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ చెరువు పెద్ద కాలువ మరమ్మతు కాలువ వెంట మట్టి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మార్క సుమలత మాట్లా డుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం కటాక్ష పూర్ పెద్దకాల్వ తూముకు షట్టర్ ల ఏర్పాటు తోపాటు కాలువ మర మ్మతు, కాలువ వెంబడి 12 ఫీట్ల మట్టి రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.29 లక్షల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఎమ్మెల్యే రేవూరి ప్రత్యేక చొరవతో పనులు చేపట్టామన్నారు. గత కొంతకాలంగా షెట్టర్‌లు లేక రైతులు సాగునీటికి ఇబ్బంది ఇబ్బందులు పడ్డారన్నారు.

ఈ కార్యక్రమంలో హౌజుబుజుర్గు సర్పంచ్ రబియా హుస్సేన్, ఇరిగేషన్ డీఈ వేణుగోపాల్, ఏఈ జ్యోతిరాణి లతోపాటు, ఉపసర్పంచ్ గుండెబోయిన లావణ్య బాలకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కాసిం, మౌల, దామెర రాజు, రైతులు అనీల్ రమేష్, ఐలయ్య, యాకుబ్, సురేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరె సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నడికూడ

ఆరె సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ మాట్లాడుతూ ఆరెకుల ఐక్యత కోసం హనుమకొండ జిల్లా కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకటి నగేష్, నాయకులు కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి నరహరి, నాగుర్ల కృష్ణమూర్తి, సింధే శ్రీనివాస్, లాడే శివ హెండిగ నగేష్, కుడ్ల మలహల్‌రావు, వాంకె రాజయ్య, వాంకెరాజు, కుడ్లరవి, కుడ్ల సంజీవరావు, కొల్లూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని బీసీ కాలనీకి చెందిన సుంకరి వీణమాధురి(34) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మంగళవారం ఉదయం మృతిచెందినట్లు ఎస్సై జానీపాష తెలిపారు. గతనెల 30న ఇంట్లో భర్త నరేష్‌కుమార్‌తో గొడవలు జరుగడంతో పురుగులు మందు తాగడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీయంకు తరలించారన్నారు. ఎంజీయంలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందిందన్నారు. మృతురాలి తమ్ముడు మూడు విజయ్ ఫిర్యాదు మేరకు భర్త నరేష్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

'గృహలక్ష్మీ' లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరేనా..?



గృహలక్ష్మీ పథకం కింద మంజూరై పిల్లర్ స్థాయిలో నిలిచి పోయిన నిరుపేద ఇల్లు

నవతెలంగాణ-హన్మకొండ

గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం పేదవారి ఆశల్లో నీళ్లు చల్లింది. వరంగల్ నగరంలో గత పదేళ్లుగా స్వంత గూడు లేని పేదవారికి గృహలక్ష్మి పథకం ద్వారా స్వంత ఇంటి కల నెరవేరుతుందని కొండంత ఆశతో అందరూ భావించారు. ఎన్నికల ముందు గత నవంబర్ నెలలో ప్రభుత్వం సొంతస్థలం ఉన్న పేదింటి ఆడబిడ్డలకు 3 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని హడావుడిగా దరఖాస్తులను ఆహ్వానించింది. దరఖాస్తులకు గడువు కేవలం మూడురోజులే ఇవ్వడంతో పేదింటి ఆడబిడ్డలు అనేక వ్యయ ప్రయాసాలకోర్చి ప్రభుత్వం అడిగిన సర్టిఫికెట్లన్నీ సమకూర్చుకుని అయా మండల కేంద్రాల్లో అందజేశారు. దరఖాస్తులన్నీ ప్రత్యేక అధికారులు రేయింబవళ్లు పరిశీలించి దరఖాస్తుదారుల ఇళ్లల్లకు తిరిగి సొంత ఇల్లు లేని పేద లబ్ధిదారులను ఎంపిక చేశారు. అప్పటికప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో కొంతమందికి గృహలక్ష్మి పథకంలో ఎంపికయ్యారని ప్రొసీడింగ్స్ కాపీలు అందజేశారు. ఎంపికైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆనందంలో ఉన్నారు. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో వారి ఆశలకు బ్రేక్ పడిందనుకున్నారు. ఎన్నికల అనంతరం తిరిగి గృహలక్ష్మి పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతుందని ఎదురుచూస్తున్నారు.

కాజీపేట సర్కిల్ మున్సిపల్ పరిధిలో 11,718 మంది లబ్ధిదారులు

గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని కాజీపేట మున్సిపల్ సర్కిల్ పరిధిలో ఉన్న వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కొంత భాగం కలిపి 11798 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తము 3326 మంది ఇల్లు లేని పేదవారు దరఖాస్తు చేసుకోగా అధికారులు దరఖాస్తులను పరిశీలించి 2920 మంది ఇల్లు లేని పేదవారిని గుర్తించి వారికి ప్రొసీడింగ్ కూడా అందజేశారు. మంత్రి కేటీఆర్ పర్యటనలో ఐదుగురు లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు కూడా ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో 8016 మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు 1500 మంది ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు కూడా జారీ చేశారు. ఇంకా స్టేషన్ఘన్పూర్ లోని రెండు డివిజన్లలో 456 మంది ఇల్లు లేవని దరఖాస్తు చేసుకోగా అధికారులు 176 మందిని గుర్తించి వారికి అనుమతి పత్రాలు అందజేశారు.

గృహలక్ష్మి పథకం రద్దుతో లబ్ధిదారుల్లో ఆందోళన

ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇల్లు లేని పేదవారి కథ తిరిగి మొదటికొచ్చింది. గత ప్రభుత్వం రూపొందించిన గృహలక్ష్మీ పథకాన్ని రద్దు చేశామని తమ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లుకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించడంతో గత ప్రభుత్వం ఎంపిక చేసిన గృహలక్ష్మి లబ్ధిదారులు తమకు ఇల్లు మంజూరవుతుందో లేదోనని అయోమయంలో పడ్డారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశాం : గొడిశాల రవీందర్, డిప్యూటీ కమిషనర్ జీడబ్ల్యూఎంసీ



గత ప్రభుత్వం నవంబర్ నెలలో గహలక్ష్మి పథకాన్ని ప్రారంభించి నగరంలో ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో వారం రోజుల్లోనే అధికారులందరం క్షేత్ర స్థాయిలో ఇల్లు లేని పేదవారిని పరిశీలించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశాం.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి : మంద వసంత, గృహలక్ష్మి లబ్ధిదారురాలు



మాకు ఇండ్లు లేక 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాము. మాకు ఏ పార్టీతో సంబంధం లేదు గత ప్రభుత్వం ఇల్లు లేని పేదవారు దరఖాస్తు చేసుకోవాలంటే దరఖాస్తు చేసుకున్నాము అధికారులు మా దగ్గరకు వచ్చి పరిశీలించారు. ఇల్లు లేదని తెలుసుకొని మాకు గహలక్ష్మి మంజూరి పత్రం ఇచ్చారు. ఇంతలోనే ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేశామని ప్రకటించడంతో నిరాశలో ఉన్నాము దయచేసి ప్రభుత్వం ఆలోచించి మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి బిల్లులు చెల్లించాలి.

చెరువులు, కుంటల్లో జలకాలుష్యాన్ని అరికట్టాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-కాజీపేట

చెరువులు, కుంటల్లో రోజురోజుకు పెరిగిపోతున్న జలకాలుష్యాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. కాజీపేట మండల పరిధిలోని పలు చెరువులను కుంటలను సీపీఎం కాజీపేట మండలం, జిల్లా ప్రతినిధి బృందం రెండు రోజులు తనిఖీ చేసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ కాజీపేట మండలంలోని పలు చెరువు కుంటల్లో తీవ్రమైనటువంటి జల కాలుష్యం చోటు చేసు కున్నదని, సంబంధిత ఇరి గేషన్ అధికారుల నిర్లక్ష్యం వలన, గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకపోవ డం మూలాన తీవ్రమై న జల కాలుష్యానికి చెరువు లు గురవుతున్నాయన్నా రు. సీపీఎం పార్టీ ప్రతినిధి బృందం కాజీపేట మండ లంలోని కడిపికొండ బోడ గుట్ట వద్దగల నాగుల చెరు వు, సోమిడిలోని రెండు చెరువు కుంటలనును సర్వే చేయడం జరిగిందని చెరువు కుంటల్లో 60 శాతం గుర్రపు డెక్కతో నిండి ఉందని, అనేక ప్రాంతాల నుండి వచ్చి, వ్యర్థ పదార్థా లు చేరి చెరువులు దుర్గంధ భరితమయ్యాయన్నారు.

కుంటల్లోకి వివిధ కాలనీలు, డీజిల్ షెడ్ కడిపికొండ మడికొండ రైల్వే కాలనీలు మెట్టుగుట్ట ప్రాంతా కాలనీల నుండి మురికి నీరు చేరుకోవడంతో చెరువు కుంటలు తీవ్రమైన జలకాలుష్యంతో నిండిపోయాయన్నారు. చెరువు కింద సుమారు 400 ఎకరాలలో రైతులు వ్యవసాయం సాగు చేస్తున్నారని, జలకాలుష్యంతో పంటలు సాగు చేసే రైతులు, మత్స్య కార్మికుల కుటుంబాలు సైతం నష్టపోతున్నాయన్నా రు. చెరువుల కింద ఉన్నటువంటి బోరు, నీటి బావులు జల కాలుష్యానికి గురవుతున్నాయని, మత్స్య కార్మికులు పట్టే చేపలను తిని, పండే ఆహారపుధాన్యాలను తిని ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇరిగేషన్ అధికారులతో పర్యవేక్షణ జరిపించి, కాజీపేట మండలంలోని చెరువుకుంటల జల కాలుష్యాన్ని నివారించాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట పట్టణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేవిధంగా చెరువుకుంటలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, చెరువులను కాలుష్య బారి నుండి కాపాడే ఉద్యమానికి ప్రాంత ప్రజా ప్రతినిధులు రైతులు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కాజీ పేట మం డల నాయకులు ఓరుగంటి సాంబయ్య, గడ్డం అశోక్, జంపాల రమేష్,స్థానికులు బొస్కె రామకష్ణ, బస్కే వెంకటయ్య, శంకరలింగం పాల్గొన్నారు.

వడ్డెర వృత్తిదారులకు బీమా సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అత్యంత ప్రమాదకర వృత్తిని చేపడుతున్న వడ్డెరలకు ప్రభుత్వం ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి పల్లపు విగ్నేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాంనగర్‌లో నిర్వహించిన ప్రజా సంఘాల హన్మకొండ జిల్లా కమిటి సమావేశానికి పల్లపు విఘ్నేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభు త్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్ ను నియమించాలని ఆయన కోరారు. వడ్డెరవృత్తిదారులకు క్వారీలపై గుట్ట లపై పూర్తిహక్కులు కల్పించాలని కోరారు. కాంట్రాక్టు పనులలో 30శాతం రిజర్వేషన్లు కల్పించాలని, రూ.5కోట్ల వరకు ఏలాంటి ఈఎండి లేకుండా ప నులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.20 లక్షలబీమా, వికలాంగులుగా మారితే రూ.15 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో చేతి వత్తిదారుల సమావేశం కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య, వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బొంత కొమురెల్లి, వల్లపు లింగమూర్తి, మల్లయ్య, పి.బైయన్న పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- టీజీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు



నవతెలంగాణ-హన్మకొండ

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2020 నవంబర్ 01 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు ఆన్ లైన్ లో గానీ ఆఫ్ లైన్ లో గానీ తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు పిలునిచ్చారు. మంగళవారం ఆర్ట్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ సత్యాగ్రహి తదితరులతో కలిసి ఆర్ట్స్ కాలేజ్ లో జరిగిన గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిర్దేశిత తేదీలోపు ఏ విధమైన డిగ్రీ కలిగి ఉన్నవారైనా ఓటు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. త్వరలో జరగబోయే వరంగల్, ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలనుకుంటే వరంగ ల్ ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాలోని గ్రాడ్యుయేట్స్-2020 సెప్టెంబర్ 1లోపు డిగ్రీ ఉత్తీర్ణులైన వారు , నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అందరూ తమ ఓటును నమోదు చేసుకో వాలని కోరారు. గతంలో గ్రాడ్యుయేట్ ఓటు ఉన్నా గాని ఇప్పుడు మళ్లీ నూత నంగా ఫ్రెష్‌గా అప్లై చేసిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని తెలిపారు. ఓటు హక్కు నమోదుకు చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ వరకు మాత్రమే గడువు ఉంటుందని పూర్తి వివరాలకు సెల్ 9849 2 17566 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

ఈనెల 14 వరకు హనుమకొండలో మైన్ డైమండ్ షో

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ హనంకొండ షోరూములో 'మైన్ డైమండ్స్' షోని ప్రారంభించింది మలబార్ గోల్డ్, డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ హనుమకొండ ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చిసొంతం చేసుకోనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ వరంగల్ షోరూంలో 2024 జనవరి 9 నుండి 14 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ అజీష్ అహమ్మెద్ తెలియజేశారు. ఈ ప్రదర్శనలో భాగంగా, పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై వినియోగదారులు 100 శాతం విలువను పొందవచ్చు కొత్తగా కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. 22 కారెట్ల పాత బంగారం మార్పిడిపై 0 శాతం తగ్గింపును పొందండి, ధృవీకరించబడిన బాధ్యతాయుత మూలాల నుండి సేకరించిన వజ్రాలను ఉపయోగించి వజ్రాభరణాలను రూపొందించడంలో నమ్మకం, పారదర్శకత నాణ్యతకు మలబార్ గోల్డ్, డైమండ్స్ కట్టుబడి ఉంది. 28 దశల్లో నాణ్యత పరీక్షలను నిర్వహించడం ద్వారా, అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. 28-పాయింట్ల నాణ్యత తనిఖీ నిర్వహించిన తర్వాత, ప్రతి ఆభరణం స్వచ్ఛతను అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తూ ధవపత్రాలను పొందుతుంది.

మలబార్ జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత బీమ బైబ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది. మిరుమిట్లు గొలిపే వజ్రాభరణాల ప్రకాశాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచడమే ధ్యేయంగా, ఆభరణం మొత్తం బరువు, రాళ్ల బరువు తయారీ వ్యయాన్ని సూచించే ధరల పట్టిక, ప్రతి ఆభరణంతో పాటు ఉంటుంది. మలబార్ గోల్డ్ భారత దేశంలో ప్రముఖ వైవిధ్యభరితమైన భారతీయ వ్యాపార సమ్మేళనం మలబార్ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్. భారత దేశంలోని కేరళ రాష్ట్రంలో 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్, నేడు 13 దేశాల్లో 335కి పైగా షోరూములతో 14 హోల్సేల్ యూనిట్లతో పాటు భారతదేశం, కెనడా, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూకే, యూఎస్ఏ వంటి దేశాల్లో కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉంది.

4.51 బిలియన్ల డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్ల సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది.

ఏపీ గ్రామ వికాస్ బ్యాంకు ఉద్యోగుల ధర్నా

నవతెలంగాణ-నయింనగర్

గ్రామీణ వికాస బ్యాంకు ప్రధాన కార్యాలయం హనుమకొండ ముందు మంగళవారం నాడు ధర్నా కార్యక్రమం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి కారింగు బిక్షమయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో దేశంలో ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులన్నిటిని కలిపి జాతీయ గ్రామీణ బ్యాంక్‌గా ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలని, బ్యాంకులో 20 ఏళ్లుగా తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న 700 మందిని పర్మనెంట్ ఉద్యోగులుగా చేయాలని, గ్రామీణ బ్యాంకును సామాన్య బ్యాంకుల నుండి విడదీయాలని, మ్యాన్ పవర్ పాలసీ ప్రకారం పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని, వాణిజ్య బ్యాంకుల మాదిరిగా బేసిక్ పే, డిటర్మన్ అలవెన్సెస్ కలిపి ఇవ్వాలని ,పెన్షనర్స్ కు పూర్తి సదుపాయం కల్పించాలని పలు డిమాండ్లతో చేశారు. ధర్నా అనంతరం బ్యాంకు జీఎం దయాకర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అధికారుల, సంఘం అధ్యక్షులు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు జయరాములు, కుంభం వెంకట్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, వీరయ్య , ఏజేపీ రాజు, మల్లయ్య, రమేష్, తిరుమలేశ్వర్‌రావు, ఉభయ సంఘాల కోర్ కమిటీ సభ్యులు, ప్రాంతీయ కార్యదర్శులు, 300 మంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి



నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్ లో భాగంగా ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థి విగ్నేష్ ఎంపికయ్యారు. ఈ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌ను 10 రోజులపాటు హిమాచల్ ప్రదేశ్ , ధర్మశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని బహుమతి పొందారు.

కాగా మంగళవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి జరుపల చందులాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా రమేష్ ఎన్నిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం ఫతేపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన గుగులోత్ రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ జిల్లా నాయకుడు బానోత్ వెంకట్రాం నాయక్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. రమేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీ ఉన్నతికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంలాల్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉమ్లా నాయక్, హుస్సేన్ నాయక్, బీక్షపతి, అనిల్, వీరన్న, మోహన్, కొంర, భద్రు, బుజ్జమ్మ, బాలరాజు, జగన్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాన్ని పూర్తి చేయాలి

- గిరిజన సంక్షేమ అధికారికి వినతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లిలో 18 యేండ్లుగా నిరుపయోగంగా ఉన్న భవనాన్ని పూర్తి చేసి గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలకు కేటాయించాలని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి కోరారు. ఈ విషయమై మంగళవారం గిరిజన సంక్షేమ జిల్లా అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకై ప్రత్యేక వసతి కోసం 2005లో నిర్మాణ పనులు చేపట్టి అసంపూర్తిగా ఉంచడంతో అసాంఘీక కార్యకలాపాలకు, పశువుల పాకగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తండాల చుట్టూ ఉన్న గ్రామాల గిరిజన విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు.



కార్మికులకు అండగా 'నవతెలంగాణ'

- ఎస్ఐ కంకాల సతీష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బడుగు, బలహీన వర్గాల కార్మికులకు అండగా 'నవతెలంగాణ' దినపత్రిక నిలుస్తుందని ఎస్సై కంకాల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో 'నవతెలంగాణ'-2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఈ పత్రిక నిలుస్తుందని, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చి ఎండ ఘట్టాలన్నారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ దిన దినం నిరంతరం ప్రజల్లో ఆదరణ పెంచుకుందని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర పత్రికలకు ఏమాత్రం తీసిపోకుండా ముందంజలో ఉండడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, అనిల్, రాకేష్, కాంగ్రెస్ మండల నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, బొమ్మన రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీని కలిసిన ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపదాస్ మున్షీని మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల పై చర్చించినట్లు తెలిపారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ మోడల్ స్కూల్లో 6 నుండి 10 తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఆరవ తరగతిలో వంద సీట్లు, ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 12 నుండి 22 ఫిబ్రవరి వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.ఓసి విద్యార్థులు 200 రూపాయలు, ఇతరులు 125 రూపాయలు పరీక్షా రుసుము చెల్లించాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మార్మోగిన శివనామస్మరణం

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి



మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా శివనామం స్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, పుణ్యవచనం, మండదీపారాధన,మహాదేవ స్వామి కళ్యాణ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి శంకర్, లింగం గుప్త, పోకల లింగయ్య, సోమేశ్వర్, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, వ్యాపారవేత్త కూరెళ్ళకుమార్ గుప్తా దంపతులు, విజయ్ కుమార్ దంపతులు, బచ్చు చిరంజీవిలు, లగిశెట్టి లింగయ్య, రాజేశ్వర్, రమ, జ్యోతి పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని పోచన్నపేట గ్రామం బొడ్రాయి వద్ద గల శివాలయం నుండి సంయోజక్ డాక్టర్ కేతోజు భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గట్టు మంజుల మల్లేష్, ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, పంతులు బాల రమేష్, సద్ది సోమిరెడ్డి, గూడ సిద్దారెడ్డి, జూకంటి కిష్టయ్య, గడ్డోజు రవీంద్రచారి, జూకంటి గణేష్, కొక్కులకొండ వెంకటేష్, దూడల సిద్దులు, జూల కృష్ణ, మేకల ఉపేందర్రెడ్డి, అవధూత ఉమేష్, దూడం మహేష్, దూసరి సిద్దార్థ, బుడిగె నవీన్, ధర్మాజీ బాలరాజు, మెరుగు సాంబయ్య, గద్దరాజు, జంధ్యాల సురేష్, గద్ద శ్రీకాంత్, రేణిగుంట కిష్టయ్య, మేకల జేపాల్ రెడ్డి, ఆరె సతీష్, భాను, రాజశేఖర్ పాల్గొన్నారు.

యువత లక్ష్యసాధనలో ముందుండాలి

- ఇంచార్జి ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మహబూబాబాద్



యువత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేందుకు కష్టపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి మున్సిపల్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మై భారత్ వికసిత్ భారత్ అనే అంశం పై నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో ముఖ్య అతిథిగా కళాశాల ఇంఛార్చి ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.యువత అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యం సాధించాలన్నారు. అందుకు నెహ్రూ యువ కేంద్రం మంచి వేదికన్నారు. ఈ పోటీలో బి.నవ్య జిల్లా స్థాయి విజేతగా నిలువగా రాష్ట్ర పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్ఐ

నవతెలంగాణ-చిన్నగూడూరు

యువత క్రీడల్లో రాణించాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో పగిడిపల్లి ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని,ఆరోగ్యవంతమైన వాతావరణంలో క్రీడలను నిర్వహించాలని క్రీడ నిర్వహణ కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కమలాకర్, మండలాధ్యక్షులు బిక్కు నాయక్, రంగారెడ్డి, పాపిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, కిరణ్, యూత్ మండలాధ్యక్షులు వెంకన్న, ఉపేందర్, కృష్ణ, యాకన్న, నందియా నాయక్, నరేష్, నాగన్న పాల్గొన్నారు.



హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి...

ఫ్యామిలీ ట్రస్ట్ కృషి అభినందనీయం

- బహుజన్ ముక్తి జిల్లా నాయకులు డాక్టర్ నరేందర్ పవార్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు వివిధ రంగాల్లో శిక్షణ కల్పించడానికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ కృషి అభినందనీయమని బహుజన్ ముక్తి పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వాంకుడోత్ నరేందర్ పవార్అన్నారు.మంగళవారం పాలకుర్తిలో నరేందర్ పవార్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజా రామ్మోహన్ రెడ్డిలు నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో 74 ఎకరాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల సొంత స్థలంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేయడం ప్రజాస్వామ్య, అభ్యుదయ, బహుజన వాదిగా స్వాగతం పలుకుతూ హర్షిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పాలకుర్తి గడ్డపై వీరోచిత పోరాటం సాగిందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కలిగిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఒక మండలానికి పరిమితం కాకుండా పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేయాలని పవార్ విజ్ఞప్తి చేశారు. పాలకుర్తిలో చేసే అభివృద్ధి, సంక్షేమ, చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలకు తమ పార్టీ పూర్తిగా సహకరిస్తుందన్నారు.

దరఖాస్తుల నమోదు పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేస్తున్న డాటా ఎంట్రీని జిల్లా అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రంలో ఐకెపి, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయంలో సందర్శించారు. డాటా నమోదులో ఏలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని సూచించారు. వీరి వెంట తహశీల్దార్ వినయలత, ఎంపిడివో సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, ఏపిఎం శంకరయ్య, తదితరులు ఉన్నారు.



పోస్టాఫీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి





- మృతిని కుటుంబానికి 10 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ- ఇనుగుర్తి

గ్రామీణ ప్రజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రామీణ తపాలా జీవిత భీమా సౌకర్యం ఎంతో ఉపయోగకరమని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసర్ వరంగల్ డివిజన్ ఎస్వీఎల్ఎన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రమాద బీమా అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి సుధాకర్ గత సంవత్సరం అన్నారం నుండి ఇనుగుర్తికి వస్తుండగా ప్రమాదవశాత్తు కల్వర్టుకు ఢీకొని మృతి చెందారు. తను ఇనుగుర్తి పోస్టాఫీస్‌లో 399 రూపాయలతో ఇన్సూరెన్స్ చేయించడంతో సుధాకర్ భార్య అయినా దేవులపల్లి శైలజకు పోస్ట్ ఆఫీస్ ద్వారా పది లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను ఎస్వీఎల్ఎన్ రావు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన సుధాకర్ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడం ద్వారా నామిని అయినా తన భార్యకు 10 లక్షల చెక్కు అందించడం జరిగిందని, ప్రతీ ఒక్కరు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని దానికి పోస్ట్ ఆఫీస్ ఉత్తమ మార్గం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార్ల రామూర్తి, తహసిల్దార్ సూర్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, నర్సంపేట పోస్టల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రమేష్, మహబూబాబాద్ మేనేజర్ సంపత్, అసిస్టెంట్ మేనేజర్ సునీత, అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇనుగుర్తి బీపీఎం సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ఆన్లైన్ నమోదు పక్కాగా ఉండాలి

- తొర్రూరు ఆర్డీవో నరసింహారావు

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పక్కాగా ఆన్లైన్ ప్రక్రియలో నమోదు చేయాలని తొర్రూరు ఆర్డీవో నరసింహారావు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం నమోదు ప్రక్రియకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆన్లైన్ నమోదు వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాగా మండలంలో మొత్తం 9,474 ప్రజాపాలన దరఖాస్తులు రాగా, వాటిలో 35 శాతం ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ పూర్తైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్ తదితరులు పాల్గొన్నారు.





అయోధ్య అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 22న అయోధ్యలో జరిగే రాముని కళ్యాణానికి సంబంధించిన అక్షింతలను పురోహితులు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక గణేష్ టౌన్ షిప్‌లో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలతో పాటు ఆహ్వాన పత్రాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మీనారాయణ గౌడ్, తిరుపతి రెడ్డి, ఉపేందర్ బాబు, తిరుమల్ రెడ్డి, రమేష్ గౌడ్, సిద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- వింజమూరి సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని బ్రాహ్మణ అసోసియేషన్ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కాకిరాల హరిప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన బ్రాహ్మణులందరికీ వర్తింపచేయాలని కోరారు. విదేశాలకు ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు ప్రత్యేక నిధులు, బ్యాంకు రుణాలు, గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో పని చేస్తున్న అర్చకులందరికీ ధూప, దీప, నైవేద్యాల వేతనాలను ప్రతీ నెల విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం తొర్రూరు మండలాధ్యక్షుడు ఓలేటి వెంకటాచార్యులు, శ్యాంసుందర్, గురు ప్రసాద్, శివశర్మ పాల్గొన్నారు.





శ్రీ రామచంద్రస్వామిని దర్శించుకున్న తెలంగాణ సీఎస్ పీఏ దంపతులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో సుప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర సీఎస్ పీఏ జి.గణేష్, జ్యోతి కుమారి దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ సిబ్బంది వారిని ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట మండల తహసీల్దార్ వినయ లత, ఆర్ఐ ఎం.రాకేష్ కుమార్ ఉన్నారు.



భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామంలో పేదకుటుంబ మబ్బు శంకర్ మృతి చెందగా జనగామ జిల్లా ఏఎంసీ డైరెక్టర్, జిల్లా యువజన నాయకులు బుషిగంపల ఆంజనేయులు మంగళవారం భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలట ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారివెంట గ్రామ యువకులు పాల్గొన్నారు.



శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్‌లు దోహదం

- నోడల్ అధికారి విష్ణుమూర్తి

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుటకు సైన్స్ టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయని వీటిలో విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని నోడల్ అధికారి విష్ణుమూర్తి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కాంప్లెక్స్ సమావేశంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబంధించిన పరీక్షలు మూడు విడతలుగా నిర్వహించబడుతాయని, పాఠశాల స్థాయిలో ఈనెల 19న, మండల స్థాయిలో 27న, ఫిబ్రవరి 3న జిల్లాస్థాయిలో జనగామలో నిర్వహించబడుతాయని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుందని ఈ పరీక్షల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.మల్లికార్జున్, ఉపాధ్యాయులు ఎల్. పద్మజ, అరుంధతి, శ్రీధర్ కరుణ, నిరంజని తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ రిజర్వేషన్ రజకుల జన్మహక్కు

- జాతీయ ఉపాధ్యక్షుడు ఏదునూరి గట్టేశం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ రిజర్వేషన్ రజకుల జన్మహక్కు అని నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఏదునూరి గట్టేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఏదునూరి గట్టేశం, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడారు. రజక కులస్తుల జన్మహక్కైన ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. నూతన నియామకంలో భాగంగా జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఉల్లెంగల చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ మల్లేశంలను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రాలను అందజేశారు. నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా జిల్లా శ్రేయస్సు కోసం జాతి ఐక్యత కోసం పాటుపడతామన్నారు. నూతన కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏదునూరి వీరన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉల్లెంగల యాదగిరి మైలారం, లొక్కుంట్ల ఆగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు, జిల్లా ముఖ్య సలహాదారులు మదెల్‌పాటి రమేష్, మంథెన కిష్టయ్య, చెన్నూరి లింగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఉల్లెంగల రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏదునూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

మంత్రి పొంగులేటిని కలిసిన కిషన్ నాయక్

నవతెలంగాణ-బయ్యారం



రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం కాంగ్రెస్ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని సమస్యల గురించి, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే మండలంలోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పృథ్వీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు



కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు రాగిపెల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కే.క్రాంతి కిరణ్ చేతుల మీదుగా సీపీఎం మండల కార్యదర్శి పెరమళ్ళ తిలక్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని అనిల్ గౌడ్, గొల్లపల్లి యాదగిరి గౌడ్, వీరగాన్ని వెంకన్న, బండపల్లి రామచంద్రు, ఆనపురం వెంకన్న, రాగిపెల్లి ఎల్లాగౌడ్, మద్దెల యాదగిరి, అండ్డెం గొల్లపల్లి విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల ఆన్లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం

ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఆన్లైన్ చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనలో తీసుకున్న ప్రతీ ధరఖాస్తును ఆన్లైన్ చేయాలని, ప్రతీ పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడానికి ఈ దరఖాస్తులు ప్రామాణికంగా తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, ఈఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా తప్పులు జరుగకుండా చేయాలని ఎంపిడిఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ ఇమ్మనుయల్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని కేసముద్రం విలేజ్ శ్రీవారు ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అర్థవంతంగా రంగు రంగుల రంగవల్లిలను తీర్చిదిద్ది ముగ్గుల పోటీల్లో సంక్రాంతి సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దుగ్గి రమాదేవి, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో రిపోర్టర్ కొత్తపల్లి రాములు మాతృమూర్తి కొత్తపల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు మేడి ఉపేందర్, మూల భూలోకరెడ్డి, సట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత

- 30 క్వింటాల నల్ల బెల్లం, 50 కేజీల పటిక, రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని దంతాలపల్లి మండల కేంద్రంలో మంగళవారం 30 క్వింటాల నల్ల బెల్లం,50 కేజీల పట్టిక,రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనపరుచుకున్నట్లు దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు తెలిపారు. చిత్తూరు నుండి కొమ్ములవంచ, దుబ్బ తండాకు అశోక లేలాండ్ వాహనంలో అక్రమంగాతరలిస్తుండగా పట్టుకున్నామన్నారు.అలాగే కొమ్ములవంచ ఆఖేరు బాగు నుండి పెద్ద ముప్పారంకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్‌కు అప్పగించినట్లు, జాటోతు శ్రీనివాస్, ఆరునూర్ల రాములను అరెస్టు చేసినట్లు తెలిపారు. బెల్లం అక్రమ రవాణా చేస్తున్న చిలకలూరిపేటకు చెందిన వాహన డ్రైవర్ భాను ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రావులపల్లి తండాకు చెందిన గుగులోతు సంతోష్ కుమ్ములవంచ దుబ్బ తండాకు చెందిన జాటోత్ హచ్చులు పరారీలో ఉన్నారని, బెల్లం వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

జల్సా సభను విజయవంతం చేయాలి : మౌలానా

నవతెలంగాణ-మరిపెడ

ఈ నెల 17న మరిపెడ మండల కేందర్‌లోని మదర్సా-యే-అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్‌లో నిర్వహించనున్న జల్సా బహిరంగ సభను విజయవంతం చేయాలని మదర్సా ప్రిన్సిపాల్ బదీ ఉజ్జమా కోరారు. మంగళవారం ఆయన కమిటీ మెంబర్స్‌తో కలిసి సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 17న ఈ బహిరంగ సభకు ఉత్తర ప్రదేశ్ లక్నో మదర్స దారుల్ ప్రిన్సిపాల్ హజరత్ మౌలానా అబ్దుల్ హలీం ఫారూఖ్ సాహెబ్, తెలంగాణకు చెందిన మౌలానా హర్షద్ అలీ సాహెబ్ ఖాస్మి, మౌలానా అబ్దుల్ ఖాదర్ సాహెబ్ రాషాది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహత్తరం జనాబ్ నూర్ మొహమ్మద్ సాహెబ్ విజయవాడ తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సభలో మదర్సా-యే-అరేబియా ఇమాదుల్ ఉలుమ్ మదర్సాల్లో ఖురాన్ మజీద్ కంఠస్థం చేసిన పది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. సభకు జిల్లా నలుమూలల నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ జానీ, అబ్బాయిపాలెం జాని, మహ్మద్ రఫీ, సయ్యద్ లతీఫ్, సబ్దార్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



నమ్మకం ఉంటే ఉండండి... లేనివారు వెళ్లిపోండి..!

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

నాపై నమ్మకం ఉంటే ఉండండి ఇష్టం లేనివారు వెళ్ళిపోండి బలవంతం ఏమీ లేదని ఉన్నవారికోసం అండగా నిలబడి పోరాడుతానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక నవీన్ గెస్ట్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రెడ్యానాయక్ మాట్లాడుతూ నా వెంట ఉండి, నా వెంబటే తిరుగుతూ నన్ను ఓడించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన కెసిఆర్ ముఖం చూడలేదని, ఓట్ల కోసం కాళ్ల వేళ్ళు పట్టుకొని బతిమిలాడిన నా ముఖం చూడ కుండ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు ప్రలోభాలకు గురయ్యారన్నారు. అన్ని ఇచ్చిన గిరిజనులలో వ్యతిరేకత వచ్చిందని, వారే నన్ను ఓడించారని స్పష్టం చేశారు.53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించడం మామూలు విషయం కాదని, మేం బాధపడటం లేదని ఎంతో ధనం ఖర్చు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఏప్రిల్‌లో ప్రారంభమైన ఆత్మీయ సమ్మేళనం నుండి ఓట్ల లెక్కింపు వరకు రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. నిద్ర లేని రాత్రులు ఎన్నో ఉన్నాయని ఆవేదన చెందారు. నా కోసం తపించే వారు ఉన్నారు కాబట్టే వారి కోసం ధర్నాలైనా రాస్తారోకోలైన చేయడానికి సిద్ధమన్నారు.



300 కోట్ల రూపాయల పనులు కొనసాగించండి

నియోజకవర్గంలో ఎన్నికల ముందు సుమారు 300 కోట్ల రూపాయల విలువగల అభివృద్ధి పనులకు మంజూరి తీసుకురావడం జరిగిందని, ఆ పనులను కొనసాగించాలని నూతన ఎమ్మెల్యేను రెడ్యానాయక్ కోరారు. ప్రభుత్వం మీ చేతిలో ఉంది కాబట్టి వాటిని రద్దు చేయకుండా కొనసాగిస్తే మంచిదన్నారు. ఒకవేళ వాటిని రద్దు చేయాలని కొత్త పనులకు ప్రతిపాదనలు పంపిస్తే అభివృద్ధి ఆగిపోతుందని దీంతో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ నిర్మాణం, మున్సిపాలిటీలో 25 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగించకపోతే అవసరమైతే ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశానికి టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు గుడిపూడి నవీన్ రావు, డిఎస్ రవిచంద్ర, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మరిప్పుడు ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజవత్ శారద రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు తాళ్లపల్లి రఘు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుడితి, మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ని మాణిక్యం, మాజీ ఎంపీపీ గూగులోతు వెంకన్న, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి

- సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

స్థలం లేని పేద వారందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య కోరారు. మంగళవారం 29వ వార్డులో సీపీఎం 2 శాఖ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేద వారందరికీ ఉండటానికి ఇంటి స్థలం ఇవ్వాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో పాటు ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న మానుకోట ఎమ్మార్వో కార్యాలయం ముందు ఇంటి స్థలం పక్క గృహాలు ఇవ్వాలని కోరుతూ జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక వాసులకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వనిఎడల పేద ప్రజలను సమీకరించి కలెక్టరేట్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ ఇన్చార్జ్ చీపిరి యాకయ్య, శాఖ కన్వీనర్ మట్టే నరేష్, గుమ్మడూరు వన్ శాఖ కార్యదర్శి బేతమల విజయలక్ష్మి, శాఖ సభ్యులు మట్టే శేఖర్, పడిశాల కుమార్, మాదాసు చింటూ, శాగంటి జమున, శేషం మహేష్, ఏర్పుల కోటమ్మ మాదాసు పెద్ద వెంకన్న, శేషం రమణ,శాగంటి ఉదయ్, మచ్చ వెంకన్న, చదువాల చంద్రకాంత్, పడిదల లక్ష్మి, బాష్పంగు వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల

వ్యవసాయం చేస్తూ మిర్చి తోట పంట పండిస్తూ పంటలకు తెగుళ్ల సోకడంతో పంటకు దిగుబడి రాదేమోనని మనస్తాపం చెంది అప్పుల బాధతో పురుగుల మందు సేవించి యువ రైతు మృతి చెందిన విషాద సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏఎస్సై వీరారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన చాపల వెంకన్న (35) అనే యువరైతు తనకు సొంతంగా ఉన్న ఎకరంన్నర భూమిలో మిర్చి పంట వేసి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టగా పంటకు తెగుళ్ళు సోకడం, గత సంవత్సరం కూడా పంటకు తెగుళ్ళు రావడంతో రెండు సంవత్సరాల నుండి సుమారుగా 10 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పు పాలై గత కొన్ని రోజులుగా మనస్తాపం చెందుతూ సోమవారం ఇంట్లో నుండి బయటకు వచ్చి పురుగుల మందు సేవించి మంగళవారం తన వ్యవసాయ బావి సమీపంలో విగజీవిగా పడి ఉండగా కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ విలపించారు.

అప్పుల బాధతో పురుగుల మందు సేవించి మృతి చెందిన వెంకన్న వికలాంగుడు అయినప్పటికి బి.టెక్ వరకు చదువుకున్నాడు. మృతుడు వెంకన్నకు భార్య పాప, బాబు ఉన్నారు.మృతుడి భార్య సుజాత పిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వీరారెడ్డి తెలిపారు.



50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

వ్యవసాయాన్ని నమ్ముకొని పంట దిగుబడి రాకపోవడంతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన యువరైతు చాపల వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన యువ రైతు వెంకన్న మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని వ్యవసాయం పై ఆధారపడిన పేద కుటుంబానికి చెందిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.



కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ రాజేశ్వరీ

నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా కొత్త కలెక్టర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన అద్వైత్ కుమార్ సింగ్‌ను మంగళవారం పెద్దవంగర ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్క అందజేశారు. ఆమెతో పాటు కలెక్టర్‌ను కలిసిన వారిలో నెల్లికుదురు, గూడూరు ఎంపీపీలు ఎర్రబెల్లి మాధవి, సుజాత ఉన్నారు.



స్వయం శక్తితో ఎదగటం అభినందనీయం : మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నెల్లికుదురు

యువత స్వయం శక్తితో ఎదగడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో తొర్రూర్ కేసముద్రం నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద ఓరుగల్లు బిర్యాని సెంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు రాక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని నేడు యువకులు చిరు వ్యాపారాలు ఎంచుకొని సన్మార్గంలో నడవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ మచ్చ కిరణ్, నాయకులు రత్నపురం యాకయ్య, మౌనేందర్, గడ్డం అరుణ్ కుమార్, ఆకుల నరసయ్య, అరుణ రవి, షటిల్ ఆర్కే, మద్ది రాజేష్, క్రాంతి రెడ్డి, వరిపెల్లి ఉప్పలయ్య, మచ్చ యాకయ్య, పెరుమాండ్ల సమరం తదితరులు పాల్గొన్నారు.



విద్యా ప్రమాణాల పెంపునకు పీఆర్టీయూ కృషి

- మండలాధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

పాఠశాలల్లో విద్యా ప్రమణాల పెంపునకు పీఆర్టీయూ నిర్విరామంగా కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుందని, రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు క్షీర సాగర్, రవి కుమార్, అంజయ్య, యాకూబ్ పాషా, వెంకన్న, ఇంద్రసేనారెడ్డి, నరేందర్ రెడ్డి, సురేష్, నరసింహారావు, వెంకటేశ్వర్, సంతోష్ కుమార్, రత్నం, గోవర్ధన్ పాల్గొన్నారు.

నోపా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

నాయి బ్రాహ్మణ నోపా సంఘం క్యాలెండర్‌ను నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు కుమ్మరికుంట్ల మౌనేందర్ అధ్యక్షతన క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ నాయి తెలిపారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో సంఘం నాయకులతో కలిసి మంగళవారం క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం నాయి బ్రాహ్మణ సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు కావలసిన వసతులను వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నాయి బ్రాహ్మలంతా కలిసికట్టుగా ఉండి హక్కుల సాధన సాధించేంతవరకు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, దయానంద్, ఏకనారాయణ, మల్లయ్య, గణేష్, నాగవల్లి కృష్ణ, లక్ష్మణ్, ఉపేందర్, రమేష్, సుధాకర్, కుమారస్వామి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





సేవా కార్యక్రమాలకు చేయూత నివ్వాలి

- పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

సేవా కార్యక్రమాలకు ప్రతీ ఒక్కరూ చేయూత అందించాలని మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, హనుమన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇన్చార్జ్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం శివయాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు రజిత జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనాథ ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలం చేసిన వారంతా కారణజన్ములని, వారి ఆశయ సాధనకు కుటుంబ సభ్యులు నడుం బిగించడం గర్వకారణమని తెలిపారు. నడిగడ్డ యాదగిరి, శివానీలు సమాజహితం కోసం పాటు పడ్డారని గుర్తు చేశారు. వారి ఆశయాల బాటలో రజిత ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, శివయాద్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జలకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నడిగడ్డ శ్రీశాంత్, కోశాధికారి స్వప్న, ఉపాధ్యక్షులు మల్లయ్య, ప్రతినిధులు యాకమ్మ, ఆది,శ్రావణి, రాజు, భరత్, సౌమిత్, ఎరుకల మహిళా సంఘం అధ్యక్షురాలు శంకరమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రమ, నడిగడ్డ నాగలక్ష్మి, నడిగడ్డ మానస, సావిత్రమ్మ పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ, మానసికోల్లాసం

- తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు

నవతెలంగాణ-పెద్దవంగర



క్రీడలు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు, టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దవంగర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొర్రూరు సీఐ సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటుగా, క్రీడల్లో రాణించాలన్నారు. యువజన సంఘాల నాయకులు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవాటుపడుతుందని, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా క్రీడా నిర్వాహకులను, దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, యూత్ మండలాధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, దుంపల కుమారస్వామి, పట్టణాఅధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, దాసరి శ్రీనివాస్, సీతారాం, బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, అనపురం వినోద్, గద్దల ఉప్పలయ్య, చిలుక సంపత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్షేత్రపర్యటన

నవతెలంగాణ-కేసముద్రం

మండల పరిధిలో గల నర్సింహులగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాద్యాయుడు కోడిపాక రమేష్ పరిసరాల విజ్ఞానశాస్త్రంలోని యూనిట్-7 ప్రభుత్వ సంస్థలు (వాటి వివరాలు-పనులు) వాటి సందర్శనలో భాగంగా ప్రత్యక్ష భోధనానుభవం కల్పించారు. మంగళవారం 3,4,5 తరగతుల విద్యార్థులతో పశు వైద్యశాలలో అక్కడ జరిగే పనులు ప్రత్యక్షం చూపిస్తూ డాక్టర్ విజయ్ కుమార్ విద్యార్థులకు వివరించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఎస్ఐ వంశీధర్‌కు చిన్నారులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. కానిస్టేబుల్ రజిత పోలీస్‌స్టేషన్లో జరిగే కార్యక్రమాలను వివరించారు. ఎస్‌బీఐ, పోస్టాఫీసు, మండల వనరుల కేంద్రం, రైల్వేస్టేషనను సందర్శించి పని తీరును తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్‌మాస్టర్ నిస్సార్ అహ్మద్ పిల్లలను అభినందించారు.

విద్యార్థులకు మౌళిక వసతులను ఏర్పాటు చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు

నవతెలంగాణ-నెల్లికుదురు

సోషల్ వెల్ఫేర్ మైనార్టీ కేజీబీవీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీ, సోషల్, మైనార్టీ, వివిధ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు అన్నం కూరగాయలు వివిధ రకాలైన వాటికోసం విద్యార్థుల అందజేస్తున్నారని, వారికి సుమారు ఆరు నెలల నుంచి రావాల్సిన బిల్లులు నాణ్యమైన భోజనం అందించడంలో విఫలం చెందుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, కూరగాయలు అందించకపోవడంతో విద్యార్థులు ఆరోగ్యంగా లేకపోవడంతో పూర్తిస్థాయిలో విద్యను అభ్యసించడంలో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కొన్ని హాస్టళ్లను పక్కా గృహాలు లేక అద్దెకు తీసుకొని నడుపుతున్నారని పక్కా వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు చందు, రాజ్ కుమార్ యాదవ్, దేవేందర్ రెడ్డి, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



ఈ నెల12,13,14న ఆంధ్రప్రదేశ్ విజయవాడలో జరిగే సౌత్ జోన్ జాతీయ క్రీడాపోటీలకు మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, పీఈటీ రాజయ్య తెలిపారు. గత నెల డిసెంబర్ 31న తొర్రూరు జడ్పీహెచ్ఎస్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ సీనియర్ జూనియర్ విభాగాలలో జిల్లా నుండి ఏడుగురు విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు సీనియర్ విభాగంలో మెండు జయ ఆదిత్య, జూనియర్ విభాగములో ఎండీ రజాక్, జన్నె హర్షలు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెల్లి రాజయ్య తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైన వవిద్యార్థులను, కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ కల్పన పాఠశాల ఎస్ఎంసి చైర్మన్,ఉప సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ స్వామి,సంపత్ కుమార్, సదానందం, వీరయ్య, ఉమారాణి, రాణి, రవీందర్, శ్రీధర్, స్వామి, మధుసూదన్ పాల్గొన్నారు.

పేదలకు అండగా 'నవతెలంగాణ' దినపత్రిక

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జె వెంకటేష్
- నవతెలంగాణ నూతన సంవత్సర 2024 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



పేద ప్రజలకు అండగా నవతెలంగాణ దిన పత్రిక నిలుస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జె వెంకటేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని శ్రామిక భవనంలో సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు ఎస్ రమ, జిల్లా కార్యదర్శి బందు సాయిలు తో కలిసి నవతెలంగాణ-2024 నూతన క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయ డంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యా యం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందన్నారు. నిజా న్ని నిర్భ యంగా రాయడంలో ఈ పత్రిక ముందుంటుందని కొనియాడారు. కష్టజీ వులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. దేశంలో బీజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెలికితీస్తూ ప్రజలకు నిజాన్ని తెలియజేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రజలను ఐక్యమత్యం చేస్తూ పోరాటాలకు సిద్ధం చేయడంలో నవ తెలంగాణ కృషి చాలా గొప్పది అన్నారు. అనుదినం.. జనస్వరం గా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి చేరవేసే విష యంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక ని రంతరం కృషి చేయాలని, ప్రజల మన్ననలు పొం దుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరి ష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తున్న నవతెలం గాణ పత్రికను ప్రజలు ఆదరించాలని కోరారు. అన్నారు. ఈ సందర్భంగా విలేకరులకు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, పొలం రాజేందర్, గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంత్, సంఘం ప్రీతి, రజనీకాంత్, నాయకులు రాజేందర్, శ్రీధర్, రమేష్, వంగాల లక్ష్మి అనూష, శారద, కవిత, రజిని తదితరులు ఉన్నారు.

ఉత్తమ హెల్త్ మహిళా ఉద్యోగులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత

- ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాళేశ్వరం జోనల్ మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నుంచి ఉత్తమ మహిళ ఉద్యోగులుగా ముగ్గురు తాడిచెర్ల గ్రామానికి చెందిన మాచెర్ల సాధన(సెకండ్ ఏఎన్ఎం), నల్లి సరిత(సెండ్ ఏఎన్ఎం), ఇందారపు రాజేశ్వరి(ఆశా కార్యకర్త)కి అరుదైన గౌరవం దక్కింది. సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకుని ఆల్ ఇండియా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ(రిజిస్ట్రేషన్ నెంబర్ 542) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా వారు గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు,అవార్డులు అందుకున్నారు. అనంతరం వారిని సన్మానించి పూలే జీవిత చరిత్ర గ్రంధం అందజేసినట్లు ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు మహానియురాలు సావిత్రిబాయి పూలే 194 జయంతి పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంసా పత్రాలు,మెమెంటోలు అందజేసినట్లు తెలిపారు.

ఘనంగా రచయిత మిట్టపల్లి జన్మదిన వేడుకలు

- మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-చిట్యాల



అక్షర శిల్పి, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలు చిట్యాల మండలంలో మంగళవారం మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. అనంతం ఆస్పత్రిలో 100 మందికి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మిట్టపల్లి సురేందర్ సినీ రంగంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు మాసు రమేష్, బొజ్జపల్లి శంకరయ్య, టీచర్ సదన్న, బండపల్లి దేవన్న, పాల శంకర్, పుల్ల సుమన్, కనకం తిరుపతి,ఆసుపత్రి డాక్టర్ వివేక్, రమేష్, ఆసుపత్రి సిబ్బంది సుధాకర్, చంద్ర శేఖర్, రాయిని శ్రీకాంత్, గురుకుంట్ల కిరణ్, ఆకుల రాజు, ఉప్పుల కిరణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు గిరిజన విద్యార్థి నాయకుల సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండల తహసీల్దార్‌ను గిరిజన విద్యార్థి సమైఖ్య నాయకులు మంగళవారం సన్మానించారు. గత నెల కిందట నూతనంగా వచ్చిన తహసీల్దార్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి బంజారాల గురించి వివరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలోత్ రుబ్బిన్‌నాయక్, జిల్లా కార్యదర్శి హాటర్‌దేవ్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.



ఐకేపీ ఏపీఎంగా ఇమామ్

నవతెలంగాణ-గణపురం

మండల సమైఖ్య ఐకేపీ ఏపీఎంగా ఎండీ ఇమామ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం ధర్మేంద్ర గౌడ్ బదిలీపై వరంగల్ వెళ్లగా మూడు నెలలుగా ఏపిఎం పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఐకెపి సీసీగా పనిచేస్తున్న ఇమామ్‌కు ఏపీఎంగా బాధ్యతలు అప్పగించారు. చెల్పూర్ గ్రామానికి చెందిన హిమాం అంచలంచలుగా ఎదిగి మండలంలో మంచి పేరు సంపాదించుకున్నాడు. ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తూ ఐకెపిలో గ్రామ ఐక్య సంఘంలో ఎంబీకే సీసీగా పనిచేసి ప్రస్తుతం ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపిఎం ఇమామ్‌ను తోటి సిబ్బంది సన్మానించారు.

భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ

నవతెలంగాణ - ములుగు



నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో 'మైభారత్-వికసిత్ భారత్' అనే అంశం పై ఉపన్యాస పోటి ని మహర్షి డిగ్రీ, పీజీ కళాశాల ములుగు యందు నిర్వహించారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ హాజరై మాట్లాడుతూ పుట్టుకతో ఏ వ్యక్తి గొప్పవాడు కాలేడని, విద్యా, సమాజం స్వీయ అనుభవం ద్వారా అనేక విషయాలు అలవర్చుకొని మంచి పౌరులుగా ఎదగాలని భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మురళీధర్ రావు మాట్లాడుతూ పట్టుదల నిబద్ధత క్రమశిక్షణతో విషయపట్ల అవగాహన పెంచుకొని సమయస్ఫూర్తిగా మాట్లాడే అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఉపన్యాస పోటీలో మొదటి బహుమతి జాకారం జూనియర్ కళాశాల విద్యార్థి మారుతి గెలుపొందగా ద్వితీయ బహుమతిని ములుగు జూనియర్ కళాశాల విద్యార్థిని శ్రావణి గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి గెలుచుకున్న వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహర్షి విద్యాసంస్థల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆకులపల్లి మధు, జడ్జిలుగా జూనియర్ లెక్చరర్స్ కొమ్ముల సురేష్ బాబు, డాక్టర్ రఫిక్ వ్యవహరించారు. వివిధ కళాశాలల నుండి విచ్చేసిన యువత ఉత్సాహంగా ఈ వకత్వ పోటీలలో పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు



పది లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ములుగు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాసిం దేవి పేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగాలపల్లి ని ప్రార్థన సమయంలో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యను అభ్యసించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరై పాఠ్యాంశాలలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తయారు చేసిన షెడ్యూల్ అనుసరించి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అదనంగా ఒక గంట పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం స్లిప్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల సమాధాన పత్రాలను వెను వెంటనే మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని అన్నారు. అనంతరం బ్రేక్ ఫాస్ట్ అమలు తీరును పరిశీలించారు. జిల్లాలోని బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించని మిగతా పాఠశాలలు కూడా బ్రేక్ ఫాస్ట్ పెట్టేలా ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులతో చర్చించి అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం-2024 క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశ రాష్ట్ర అభివృద్ధిలో పద్మశాలి ఉద్యోగులు భాగస్వాములు కావాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ -2024ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు ఈగ వెంకటేశ్వర్లు హాజరుకాగా విశిష్ట అతిధులుగా జిల్లా పద్మశాలి ఉన్నతాధికారులు ఎఫ్‌డిఓ చేరుపల్లి కృష్ణ ప్రసాద్, డీపీఆర్ఓ వంగరి శ్రీధర్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ సాయిని సతీష్‌కుమార్, ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి డీఈ నాగరాజు, కేటీపీపీ డీఈ కొండా రాజకుమార్, హెల్త్ డీడీఎం నల్ల మధు, ఎస్‌సీసీఎల్ కృష్ణ ప్రసాద్, ఎఫ్ఆర్‌వో పిట్ట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలీల అభివద్ధికి ఉద్యోగులు తమ సేవలను విస్తరించాలని అన్నారు. పేద పద్మశాలి కార్మికులకు, విద్యార్థులకు సేవలందించాలని సూచించారు. అనంతరం తమకు సహాయ సహకారం అందించిన వారిని, పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను పద్మశాలి ఉద్యోగుల సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుబ పిట్ట ఉమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల రాజా రవితేజ, కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షులు కుసుమ సుధాకర్,చిందం దయాకర్, దుంపరాజు, పాసికంటి రవికిరణ్, శకుంతల దేవి, దాసి విశ్వనాథంతోపాటు పద్మశాలి ఉద్యోగులు, భూపాలపల్లి పద్మశాలి వ్యాపారస్తులు, డాక్టర్‌లు పాల్గొన్నారు.

పేదల పత్రిక 'నవతెలంగాణ'

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్లా తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు దోహదపడతాయని, పేదల పత్రిక నవతెలంగాణ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో నవతెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య మూల శంకర్‌గౌడ్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాలన విధానాలు సంక్షేమ పథకాలు ఎన్నో విషయాల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ ఎన్నో విషయాలను ప్రచురిస్తోందన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను సొంత సమస్యలుగా భావించి సమాజంలో అనేక మార్పులు తీసుకురావడంతో పత్రిక మూలమని అన్నారు. పత్రికలు నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలుస్తాయని పత్రికలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్, బొట్ల రవీ అల్లకొండ కుమార్, శనిగరం మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ జీతాలు ఇప్పించిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

జిల్లా ఈజీఎస్ అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగులైన (ఏపీఓస్, ఈసీఎస్టిఎ, సీఓఎస్) ఐక్య కార్యచరణ కమిటీగా సమావేశమై గత రెండు నెలలుగా పెండింగ్ ఉన్న రెండు నెలల జీతాలు ఇప్పించినందుకు గ్రామీణ అభివద్ధిశాఖ మంత్రి అన సూయ సీతక్కకు 12,841 మంది ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 12841 మందిని రెగ్యులరైజ్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెగ్యులర్ చేయడానికి శీతాకాల సమావేశం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఉపాధి హామీ లో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపుతారని ఆశతో సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మాలోతురాజు, జేఏసీ చైర్మన్ ఎన్ సునీత వైస్ చైర్మన్ కిషోర్, ప్రసూన అంకుస్, చరణ్, ప్రధాన కార్యదర్శి రామయ్య అనిల్, సురేష్ కోశాధికారి సదయ్య ,గణేష్ సతీష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు

ఎస్ఐ ఎస్‌కె మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అపరిచితులకు పరిస్థితుల్లోనూ ఆశ్రయం కల్పించవద్దని పస్రా ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ అన్నారు. మంగళవారం మండలంలోని మచ్చాపూర్ గొత్తిగుంపును కమ్యూనిటీ పొలిసింగ్‌లో భాగంగా సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామంకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శీతాకాలం దష్ట్యా త్వరలోనే దుప్పట్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలున్నా తమ దష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.



ఏఎస్పీ ములుగు జిల్లా కమిటీ రద్దు

నవతెలంగాణ-వెంకటాపురం

ఏఎస్‌పి(ఆదివాసి సంక్షేమ పరిషత్) ములుగు జిల్లా కమిటీ రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ప్రకటించారు. మంగళవారం నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత జిల్లా కమిటీని రద్దు చేస్తున్నామని త్వరలోనే నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆదివాసి హక్కులు, ఏజెన్సీ చట్టాలపై రానున్న రోజుల్లో ఈ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమ్మయ్య, రాజు, గోపి, శ్యామల, వెంకటేశ్వర్లు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణి

గ్రీస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ చేతుల మీదుగా వద్ధులకు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. పేద ప్రజలకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఎలాంటి సేవలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఈ విధంగా పంపిణీ చేసిన సంస్థ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌశెట్టివాయి సర్పంచ్ వంట్ల సావిత్రి బాలరాజు, టైగర్ కంతి ముత్తయ్య, ముర్రం రాజేష్, కంతి లక్ష్మణ రావు, పోడెం నారాయణ, రాంబాబు, వట్టం బాలరాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కనుకునూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామంలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో ఉడిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 46మందిని పరీక్షించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడమిక్ సబ్ యూనిట్ ఆఫీసర్ టి రమేష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్లు పరమేశ్వర్, రవీందర్, ఏఎన్‌ఎంలు సూర్యకల, భూలక్ష్మి ఆశావర్కర్లు మమత, సంతోష, మీన పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను పీఏసీఎస్ చైర్మెన్ చల్ల నారాయణ రెడ్డి మంగళవారం పరామర్శించారు. కాటారం గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి కుమారుడు సిద్దు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అడ్డూరీ చంటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెపాపరు.

పండగపూట 'గాజుల' పరేషాన్ !



నవతెలంగాణ-మంగపేట

పండగలొస్తే చాలు పనిగట్టుకు పుట్టుకు వస్తాయి కొత్త కొత్త వింత వింత ఆచారాలు. ఓ పండగ వచ్చిందంటే తమ్ముళ్లకు కుడకలు పెట్టాలని, మరో పండగ వచ్చిందంటే అమ్మలకు లేదా అక్కాచెల్లెళ్లకు చీరలు పెట్టాలని, అమ్మమ్మలు మనవళ్లకి, మనవళ్ల తాతమ్మలకి ఇలా ఎవరో ఒకరు ఏదో ఒక వస్తువును ఎవరికో ఒకరికి బహూకరించాలని జోరుగా వినిపిస్తూనే ఉంటాయి. ఈ మారు సంక్రాతికి అలాంటిదే ఓ పుకారు గ్రామాల్లో తెగ షికారు చేసేస్తోంది. సంక్రాంతి పండుగకు కీడొచ్చిందని ఇద్దరు కొడుకులున్న తల్లులు ఒక కొడుకున్న తల్లులకు గాజులు వేయించాలని ప్రచారం జరుగుతుంది. పల్లె జనాల, జానపదుల అమాయకత్వంను ఆసరా చేసుకుని ఎవరో పుట్టించిన ఈ అర్థం లేని ప్రచారం మూలంగా ఒక్క కొడుకు ఉన్న తల్లులు ఇద్దరు కొడుకులున్న తల్లుల వద్దకు వెళ్లి గాజులు వేయించుకుంటున్నారు. అది కుదరని పక్షంలో ఇబ్బందులు పడుతూ తమ పిల్లవాడికి ఏం జరుగుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. మరో వైపు ఇద్దరు కొడుకులున్న తల్లులేమో ఒక్క కొడుకున్న తల్లుల తాకిడి తట్టుకోలేక ఎంత మందికి గాజులు వేయించాలంటూ విసుక్కుంటున్నన్నారు. ఈ విష సాంప్రదాయం వల్ల ప్రజల్లో అనేక భయాందోళనలు నెలకొంటున్నాయి.



అలాంటి ప్రచారాలు నమ్మొద్దు

: రాజశేఖరశర్మ , మల్లూరు దేవస్థాన ప్రధాన అర్చకులు

శాస్త్ర బద్ధం, తర్కబద్ధం కానీ మోసపూరిత ప్రచారాలను గుడ్డిగా నమ్మవద్దని మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులలో ఒకరైన రాజశేఖరశర్మ అన్నారు. ఎవరో ఆకతాయిలు కావాలనో కాకతాలియంగానో పుట్టించిన పుకారు ఆనోట ఈనోట పాకి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని తెలిపారు. ఇట్టి పుకారులో ఎలాంటి వాస్తవం లేదని ఎవరు భయపడవద్దని సంక్రాంతి పండుగకు ఎవరికి కీడు లేదని సంతోషంగా పండగ జరుపుకోవాలని అన్నారు.



బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబర్ కుర్రి శంకర్ మాతృమూర్తి లచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం భూపాలపెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు స్థానిక వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుండు నారాయణ, మరాబోయిన ఐలన్న, గడ్డం సద్దయ్య, ల్యాదాల్ల బిక్షపతి, ఊరడి మురళి, నాగేలి సాగర్ రౌతు భద్రయ్య, కేడం రవి, తదిదరులు పాల్గొన్నారు.



విద్యార్థులు సత్ప్రవర్తనతో మెదలాలి

ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, షీ టీమ్స్, యాంటీ ర్యాగింగ్ టీమ్స్, 100 డైల్, విద్యా నైపుణ్యాలతోపాటు విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకుని సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోబైల్ మోడల్ స్కూల్‌లోని 9, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సైబర్ నేరాలు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు బంధువులకు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో ఎవరైనా మత్తు పదార్థాల వినియోగం, సరఫరా కు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాజంలో చిన్న పిల్లలు మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల నిర్మూళనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆపదలో షీ టీమ్స్, యాంటీ ర్యాగింగ్ టిమ్స్, డయల్ 100, డయల్ 1930 కు సమాచారం ఇవ్వాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- అర్హత గల వారందరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి
- హెల్మెట్ వాడకంపై ప్రత్యేక డ్రైవ్
- రోడ్డు రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్



నవతెలంగాణ - ములుగు

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మలుగు జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సూర్యప్రతినిధితో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం జూలైలో జిల్లా కేంద్రంలో రోడ్డు రవాణా కార్యాలయం ప్రారంభం కాగా ఇప్పటివరకు 1058 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకున్నారని వివరించారు. ఫిట్నెస్ సర్టిఫికెట్లు 417, లెర్నింగ్ లైసెన్సులు 1725 పర్మిట్లు 19, రిజిస్ట్రేషన్లు 2196 పూర్తి చేసినట్లు ఆయన నవతెలంగాణకు వివరించారు. పోలీసుల సహకారంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ విధిగా ధరించాలని కోరారు. ఈ సమావేశంలో రోడ్డు రవాణా శాఖ సిబ్బంది దేవులపల్లి వేణు కుమార్ పాల్గొన్నారు.



అయోధ్య అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం, బొమ్మపూర్, రాపల్లి కోట గ్రామాల్లో మంగళవారం అయోధ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు. ముందుగా అక్షింతలను ఆయా దేవాలయంలోప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూరారం సర్పంచ్ నాగులా లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాపరెడ్డి, దేవస్థానం పూజారి సత్యనారాయణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూర్య మహేష్‌రెడ్డి, బొమ్మపూర్ సర్పంచ్ ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి రాపల్లి కోట గ్రామంలో దేవాలయంలోప్రత్యేక పూజా కార్యక్రమంలోఅక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టాలి

- డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-మహాదేవపూర్

హేతుబద్ధీకరణ జీవోను వెంటనే రద్దుచేసి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డీటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో మార్పులు చేపట్టలేదని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంలోని అన్ని విభాగాలలో సమూల మార్పులు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను పిఆర్సి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేక సిలబస్ పూర్తి కాలేదని దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

గత ప్రభుత్వం పాఠశాలలను ప్రైవేటీకరణ విధానాలను అవలంభించిందని అన్నా రు. సర్విస్ పర్సన్స్ లేక పాఠశాలలు అపరిశుభ్రంగా మారాయని, వెంటనే సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని కోరారు. మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు సరైన విద్యా బోధన లేదని అన్నారు. వెంటనే తాత్కాలిక ప్రతిపాదికన విద్యా వాలంటీర్లను నియమించి సిలబస్ పూర్తి చేయించాలని కోరారు. డీఎస్సీ నిర్వహించి రెగ్యులర్ పోస్టులను నియమించాలన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిలర్ ఏ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు చర్చించి పరిష్కార మార్గాలకు ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి పర్యవేక్షణ అధికారులను, డిప్యూటీ డీఈఓ పోస్టులను భర్తీ చేసి పర్యవేక్షణ పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడక మధు, మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్ శంకరయ్య, కమిటీ సభ్యులు మల్లేశం, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

శ్రీరామ జన్మభూమి పూజిత అక్షితల వితరణ కార్యక్రమాన్ని మంగళవారం శ్రీ పట్టాభి సీతారామస్వామి భజన మండలి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జనవరి ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు గణపురం మండలం లోని ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీ రామ పూజిత అక్షంతలు ఇంటింటికి పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని వీధులలో భజన మండలి సభ్యులు ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బండారి శంకర్ భటిక స్వామి, మదాసు మొగిలి గౌడ్, తాల్లపల్లీ గోవర్ధన్ గౌడ్, దంపతులు, వొల్లాల సుదర్శన్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్, దయ్యాల భద్రయ్య, బొద్దుల మొగిలి మాదాసు అర్జున్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, సదయ్య, సోమ దామోదర్, మూల శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మండలంలోని వెంకటపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చెరింది.వైద్య ఖర్చుల కోసం సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీదర్ బాబును ఆశ్రయించారు. ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.2 లక్షలు సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంగళవారం ఆస్పత్రి సహాయకులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఇందుకు మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పార్వతిని ఆదుకుంటాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతిని ఆరోగ్యపరంగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్లమర్త గ్రామంలోకాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పార్వతిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ సీతక్క ఆదేశానుసారం పార్వతి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వైద్య సహాయానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చొప్పదండి వసంత, కోరం రామ్మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ

ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ దూడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిదిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశానికి, 7వ తరగతి నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాల కోసం ఎంట్రన్స్ టెస్ట్ కోసం అర్హత గల విద్యార్థులు htt//telangams.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పాటశాల ప్రిన్స్ పాల్ దూడ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీలకు రూ.125, ఓసీలకు రూ.200 ఫీజు ఉంటుందన్నారు. దరఖాస్తుల కోసం ఈ నెల 8న నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలిపారు. 12 నుంచి 22 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 6వ తరగతి ప్రవేశం కొరకు రాసే విద్యార్థులకు ఏప్రిల్ 1న పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు.



అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

- ఆర్టీఐ క్యాలెండం-2024 ఆవిష్కరణలో సీఐ కిరణ్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆర్టీఐ(సమాచార హక్కు చట్టం)ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని మహాదేవపూర్ సీఐ కిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో ఆర్టీఐ-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ మాట్లాడారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ... మార్మోగిన ఆలయ ప్రాంగణం



నవతెలంగాణ-మహాదేవ్ పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని సురారం గ్రామంలోని శివకేశవాలయంలో అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాటారం నాగరాజు పురోహితులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజాకార్యక్రమానికి వందలాది మంది అయ్యప్ప భక్తులు తరలివచ్చి స్వామివారి నామస్మరణ గీతాలనాలపించారు. ఈ 'మహా పడిపూజ' కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి జలాభిషేకం, పంచామతాభిషేకం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి మండల కేంద్రంలోని భక్తులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు తరలివచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం భిక్షను ఏర్పాటు చేశారు. పడిపూజను పురస్కరించుకొని ప్రత్యేక ఆర్కెస్టా బందాన్ని తెప్పించి పాడించిన అయ్యప్ప స్వామి గీతాలు అలరింపజేశాయి. ఈ సందర్భంగా 'అంబట్ పల్లి అయ్యప్ప సేవా సమితి' సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మండలంలోనే కన్నుల పండుగగా జరుపుతున్న ఈ కార్యక్రమం సురారం శివకేషవాలయంలో ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు. 'మహ పడి పూజ' నిర్వాహణ భాద్యతలు తీసుకొని ఘనంగా నిర్వహించిన ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు వచ్చి 'మహా పడి పూజ' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అయ్యప్ప మాలాధారకులు అందరికి, గాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.